
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శనివారం
12 అక్టోబరు
2024
పేజీలు 8

## గుంటూరు పల్నాడు




# లిక్కర్ నో స్టాక్

## బాటిల్ పై అదనపు బాదుడు

ఒక వైపు ఆదాయం కోసం ప్రభుత్వం తపిస్తుంటే.. మరో వైపు మద్యం వ్యాపారం చేజారకూడదని లిక్కర్ సిండికేట్ కొత్త ఎత్తులు వేస్తోంది. ఇందులో భాగంగా సామధాన బేధ దంపోయాలను ముందుకు తెస్తోంది. రెండు, మూడు రోజుల్లోనే చేతిలోని సరుకును వదిలించుకునే ప్లాన్ అమల్లోకి తీసుకొచ్చింది. మార్కెట్లో మద్యం కొరత ఉందని, బార్ల ముందు నోస్టాక్ బోర్డులు పెట్టేశారు. దీంతో లిక్కర్? కోసం జనం క్యూకడుతుండడం ఉమ్మడి గుంటూరు జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో కనిపిస్తోంది. క్వార్టర్ సీసాకు రూ.80, రూ. 100 పెంచినా.. పండగ పూట మందు దొరకదనే భయంతో మద్యం ప్రియులు ఎగబడుతుంటే.. వైన్స్?, బార్లు కిటకిటలాడుతున్నాయి. దసరా పండుగకు మద్యం సిండికేట్ సృష్టించిన ఈ నోస్టాక్ సిస్టమ్? నేడు ఉమ్మడి గుంటూరు జిల్లాలో గందరగోళం సృష్టిస్తోంది.

వివరాలు 3 లో

ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో, నేటి దిన పత్రిక సూర్య

- దసరా వేళ మందు బాబులు బేజారు
- లిక్కర్ కింగ్‌ల నయా దోపిడీ
- వారం రోజులుగా కృత్రిమ కొరత
- షాపుల ముందు క్యూ కడుతున్న మద్యం ప్రియులు
- పొలిటికల్ పార్టీలకు అతీతంగా సిండికేట్ దందా
- పట్టించుకోని అధికార యంత్రాంగం




## ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలు సందర్శించిన నీతి అయోగ్ బృందం.



**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల మండల పరిధిలోని రేవేంద్రపాడు గ్రామంలో వ్యవసాయ క్షేత్రాలను నీతి ఆయోగ్ వ్యవసాయ విభాగం డైరెక్టర్ డాక్టర్ రమేష్ చంద్ ఆధ్వర్యంలో బృందం శుక్రవారం పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయ క్షేత్రాల. ను పరిశీలించి రైతులతో ముఖాముఖిగా మాట్లాడారు ..రేవేంద్రపాడు క్లస్టర్ పరిధిలో సాగ వు తున్నటువంటి ప్రకృతి వ్యవసాయ0, విధానాలు, ప్రభుత్వ సహాయం ద్వారా ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగవుతున్న. వరి పంటల. ను పరిశీలించి రైతు అభిప్రాయాల ను అడిగితెలుసుకున్నారు. ప్రధానంగా ప్రకృతి రసాయన ఎరువులు, వినియోగం సాగు చేస్తున్న పంటల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెట్టుబడు లను రాబడి ప్రకృతి వ్యవసాయంలో అందుతున్న వివిధ సౌకర్యాలు గురించి పరిశీలించి వివరాలను తెలుసుకున్నారు. రాష్ట్రంలో రెండు రోజులు పర్యాట నలో భాగంగా రెం.డవరోజు రెవేంద్రపాడులో పర్యటించారు. ఈ కార్యక్రమంలో నీతి ఆయోగ్ వ్యవసాయ. విభాగం సలహాదారు రమేష్ చంద్, రైతు నేస్తం ఫౌండేషన్ సభ్యులు విజయ కుమార్, జిల్లా డిపిఎం రాజకుమారి, నీతి అయోగ్ బృందంలో ఐసీఆర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ చౌదరి, అగ్రికల్చర్ ప్రొడక్షన్ కమిషనర్ వి. కే సింగ్, ఐఎఫ్ఎస్ఆర్ డైరెక్టర్ సునీల్ కుమార్, నీ తి అయోగ్ సలహాదారులు నీలం పటేల్, ఏ డిజి. రాజ్ బీర్ సింగ్ తెనాలి. ఏ.డిఎ ఉషారాణి, దుగ్గిరాల తహసిల్దార్. ఐ సునీత ఎంఎ, ఓ.పి.శిరీష, ఏఇఓఎ రమేష్ బాబు, విఆర్ఓలు శ్రీనివాసరావు, సురేష్, బుల్లెమ్మ రైతులు పాటిబండ్ల కృష్ణ ప్రసాద్ వాసిరెడ్డి శ్రీనివాసరావు, కొప్పుల మధుబాబు, ఇంటూరి, శ్రీసివాసరావు, సర్పంచ్ పి.మెరి మ్మ, గ్రామ పంచా యతీ, కార్యదర్శి కొలక లూరి శ్రీనివాసరావు, శృంగారపాటి సాయి కుమార్, కోటేశ్వరరావు, చిలకా ఏసు పాదం, మాణిక్యాలరావు, ఎం.పెద్దకోటయ్య ,వెంకయ్య , ఇజ్జగాని వీరశంకర్, . ఏపీ సి ఎస్. ఎఫ్ సిబ్బంది రైతులు తదితరులు ఉన్నారు..






# టీసీఎస్‌ను తానే తీసుకువచ్చినట్లు జగన్ కు ఆత్మ చెప్పిందేమో



మంగళగిరి మేజర్ న్యూస్: రాష్ట్రానికి టీసీఎస్ ను తానే తీసుకువచ్చినట్లు జగన్ రెడ్డికి ఆత్మ చెప్పిందేమో అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. మంగళగిరి సమీపంలోని కొలనుకొండలో సింహ కియా కార్ల షోరూమ్ ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గతంలో కూడా చంద్రబాబునాయుడు గారు కియా మోటార్స్ ను ఏపీకి తీసుకువస్తే వైఎస్ రాజశేఖర్ రెడ్డి లెటర్ రాశారంటూ మాట్లాడారు. ఇప్పుడు టీసీఎస్ విషయంలో జగన్ కు ఆత్మ చెప్పినట్లుంది.. ఆయనే తీసుకువచ్చాడని. జగన్ రెడ్డి పాలనలో ఎన్ని కంపెనీలు తీసుకువచ్చారు, ఎన్ని ఉద్యోగాలు కల్పించారో బహిర్గతం చేయాలి. 2014-19 మధ్య 44వేల పరిశ్రమల ఏర్పాటుతో పాటు 8 లక్షల ఉద్యోగాలు కల్పించినట్లు స్వయంగా వైసీపీ ప్రభుత్వమే శాసనమండలిలో ఒప్పుకుంది. నేడు చంద్రబాబుగారు వచ్చిన తర్వాతనే ఏపీలో పెద్దఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. ఇందులో భాగంగానే టీసీఎస్, లులు వచ్చాయి. అనేక పరిశ్రమలు పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాయి. గతంలో జగన్ రెడ్డి తరిమివేసిన పరిశ్రమలన్నీ తీసుకువస్తాం.

**బుక్ ల విషయంలో నన్ను చూసి ఇన్ స్పైర్ అయినట్లుంది**

బ్లూ బుక్, గుడ్ బుక్ అంటున్న వైసీపీ .. తనను చూసి ఇన్ స్పైర్ అయినట్లు ఉంది. పాదయాత్రలో వంద బహిరంగ సభల్లో మాట్లాడాను. రెడ్ బుక్ చూపించి.. చట్టాన్ని ఉల్లంఘించి, ప్రజలను ఇబ్బంది పెట్టిన అధికారులు, వైసీపీ నాయకులపై చట్టబద్ధంగా చర్యలు తీసుకుంటామని చెప్పాం. ఇప్పటికే యాక్షన్ మొదలైంది. వైసీపీ వేరే పుస్తకాలు పెడితే పెట్టుకోనివ్వండి.. మాకేం భయం లేదు.

## ఫిరంగిపురంలో ఘనంగా దసరా నవరాత్రుల ఉత్సవాలు



ఫిరంగిపురం మేజర్ న్యూస్: ఫిరంగిపురం మండలంలో శ్రీ దేవి శరన్నవరాత్రుల వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలో ను విజయ దుర్గానగర్ లోని విజయదుర్గ అమ్మవారి దేవాలయంలో దసరా ఉత్సవాల్లో భాగంగా 9వ రోజు ఐన శుక్రవారం శ్రీ మహిషాసురమర్దిని అలంకరణ అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.విశేష సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వల్లూరి రాజేంద్ర శర్మ అమ్మవారి కి సహస్ర నామార్చనానామార్చన కుంకుమ పూజ, షోడశోపచార పూజలు నిర్వహించి ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## తాడికొండ మండలం వివిధ గ్రామాల్లో ఘనంగా బాలిక దినోత్సవం



తాడికొండ మేజర్ న్యూస్: గుంటూరు జిల్లా తాడికొండ మండలం, రావెల, పొన్నెకల్లు, పాములపాడు, గరికపాడు, దామరపల్లి, బేజాత్ పురం, ఫణిధరం, లచ్చన్నగుడిపూడి గ్రామాలలో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్-క్రాఫ్ మరియు ఫిరంగిపురం ఐసీడీఎస్ ప్రాజెక్టు సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కృషి విజ్ఞాన కేంద్రం న్యూట్రిషన్ సైంటిస్ట్ డా. ఎం. దీప మాట్లాడుతూ సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతలు, వివక్షపై అవగాహన పెంచడం, బాలికలపై జరిగే అత్యాచారాలు, అనర్థాలను నివారించి, వారి సంపూర్ణ హక్కులను వారు పొందుకునే విధంగా చేయడం ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశము అని, బాలికలు, యువతులు వారి వారి రంగాలలో ప్రచారం, పరిశోధనలకు సంబంధించి సాధించిన అభివృద్ధిని ప్రతిబింబించేలా చేయాలని కోరారు. అలాగే తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువ కలిగిన ఆహార పదార్థాల గురించి అవగాహన కల్పించారు.

## శ్రీ మహిషాసుర మర్దిని దేవి అలంకారంలో దర్శనమిచ్చిన శ్రీ మహంకాళి అమ్మవారు..



దుగ్గిరాల ,మేజర్ న్యూస్ .దుగ్గిరాల మండలం కంఠంరాజు కొండూరు గ్రామంలో గల శ్రీ మహంకాళి అమ్మవారు శుక్రవారం శ్రీ మహిషాసుర మర్దని దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు .దసరా నవరాత్రుల సందర్భంగా శుక్రవారం ఆలయ పూజారులు శ్రీ మహంకాళి అమ్మవారిని శ్రీ మహిషాసుర మర్దనీ దేవిగా అలంకరణ చేయడంతో భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు భక్తులు, ప్రజలు, శ్రీ మహిషాసుర మర్దిని దే విని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## నేడు సాయినాధుని సమాధి మహోత్సవం

గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్: స్థానిక విద్యానగర్ శ్రీ సాయినాధుని సన్నిధానంలో శనివారం మహా సమాధి మహోత్సవం జరుగునని ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు ఎడ్లపాడు అశోక్ కుమార్, అధ్యక్షుడు వడ్లమూడి శివరామకృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు. బాబాకు పంచామృతాభిషేకం చందనార్చన, సమాధి పూజ జరుగుతాయని తెలిపారు.

## మహిషాసురమర్ధనిదేవి అలంకారములో శ్రీ భ్రమరాంబ అమ్మవారు



పెదకాకాని మేజర్ న్యూస్ : శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానములో దసరా నవరాత్రుల 9వ రోజు శ్రీ మహిషా సురమర్దని దేవి అలంకారములో భ్రమరాంబ అమ్మవారు భక్తులను అనుగ్రహించినారు. ఉభయదాతలు శ్రీ స్వామి వారి ప్రత్యేక అభిషేకము, అమ్మవారి కుంకుమ పూజలలో పాల్గొన్నారు. నవరాత్రి ఉత్సవములలో భాగముగా సుప్రభాతసేవ, హారతులు, విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనము, పంచగవ్య, ప్రాశన, మహన్యాస పూర్వక ఏకాథ రుద్రాభిషేకములు, నవావరణార్చనలు తదితర పూజలు అర్చకస్వాములు నిర్వహించినారు. సాయంత్రం శ్రీ భ్రమరాంబ అమ్మవారికి కుంకుమార్చనలు, హారతులు, ఆలయ ప్రదక్షిణ, భక్తులకు తీర్ధ ప్రసాద వితరణ జరిగినవి. సాంస్కృతిక కార్యక్రమములలో భాగముగా శ్రీ నృత్యకళా నిలయం, విజయవాడ వారిచే కూచిపూడి నృత్యం, సింగర కొండయ్య చౌదరి, నంది గరుడ అవార్డు గ్రహీతలు శ్రీరామాంజనేయ నాట్య మండలి, మద్దిరాల వారిచే శ్రీ కృష్ణ అవతారం పూర్తి నాటకం జరిగినవి. నవరాత్రులు చివరి రోజు శనివారము ఉదయం గం. 10.30 ని.ఎలకు పూర్ణాహుతి, సాయంత్రం గం.4.30 నుండి శమీపూజ నిర్వహించబడునని, సాయంత్రం గం.6.00లకు పంచ హారతులు తదుపరి శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల గ్రామోత్సవము అత్యంత వైభవోపేతముగా ప్రత్యేక అలంకరించిన పూల వాహనముపై మేళతాళముల నడుమ జరుగునని ఆలయ ఉపకమీషనరు తెలిపారు.

## జయ జయహే మహిషాసుర మర్దిని



గుంటూరు( సాంస్కృతికం) మేజర్ న్యూస్: శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా 9 వ రోజు శుక్ర వారం నగరంలోని పలు ఆలయాలలో అమ్మవారిని దుర్గా దేవిగా అలంకరణ నిర్వహించారు విద్యుత్ దీప కాంతుల నడుమ అమ్మవారి అలంకరణ దేదీప్యంగా భక్తులకు దర్శనమిచ్చింది . స్థానిక సంపత్ నగర్ శ్రీ శారదా పరమేశ్వరి ఆలయం%శీ%లో దసరా మహోత్సవాల సందర్భంగా అమ్మవారికి విశేష అభిషేకాలు అర్చనలు, శ్రీ సింహ వాహన అలంకరణ జరిగాయి. గణపతి పూజ, కుమారి పూజ, సువాసి పూజ, సుహాసినిచే సామూహిక లలితా సహస్రనామ కుంకుమార్చన, ఆర్ ప్రేమ కుమార్ బృందం చే వేణు గాన కచేరి జరిగాయి.కార్యక్రమాలను ఆలయ గౌరవ ప్రతినిధి పోలిశెట్టి శ్రీహరి ప్రసాదరావు శ్యాంసుందర్లు పర్యవేక్షించారు. స్థానిక బృందావన్ గార్డెన్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారికి విశేషఅభిషేకాలు, అర్చనలు అమ్మవారికి శ్రీ మహిషాసుర మర్దనిగా అలంకరణ చేశారు. ఆచార్య అద్దంకి శ్రీనివాస్ చే విజయదశమి అంతరార్థాలపై ఆధ్యాత్మిక ప్రవచనం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమాలను ఆలయ కమిటీ అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. స్థానిక విద్యానగర్ శ్రీ సాయినాధుని సన్నిధానంలో దసరా మహోత్సవాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, సుహాసినిలచే సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని శ్రీ మహిషాసుర మర్దనిగా అలంకరణ చేశారు. కార్యక్రమాలను ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు య ర్లపాటి అశోక్ కుమార్, అధ్యక్షుడు వడ్లమూడి శివరామకృష్ణయ్య పర్యవేక్షించారు. స్థానిక మారుతీ నగర్ మారుతీ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, గోపూజ,సువాసిని పూజ,నవదుర్గ పూజ, మహా విద్య హెూమం, సామూహిక తులసీదళార్చన జరిగాయి.అమ్మవారిని శ్రీ మహిషాసుర మర్దనిగా అలంకరించారు.పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమాన్ని ఆలయ కమిటీ కార్యదర్శి తంగిరాల శ్రీనివాస్ పర్యవేక్షించారు. స్థానిక అరండల్ పేట అష్టలక్ష్మి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు అనంతరం అమ్మవారిని శ్రీ మహిషాసుర మర్దనిగా అలంకరించారు సుహాసినిలచే సామూహిక లలితా సహస్రనామ కుంకుమార్చన జరిగింది. కార్యక్రమాలను ఆలయ నిర్వాహకులు మర్రిపాటి ప్రసాద్ పర్యవేక్షించారు. విశేష సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

## మానవత్వం చాటుకుంటున్న సరస్వతీ ఫౌండేషన్



పెదకాకాని మేజర్ న్యూస్: నిరుపేదలను ఆదుకుంటూ తన వంతు సహాయం అందిస్తూ సరస్వతి ఫౌండేషన్ తన మానవత్వాన్ని చాటుకుంటుంది ప్రకృతి విపత్తులు కరోనా వంటి ఆపత్కాల సమయాల్లో కూడా తన వంతు సహకారం పేదలకు అందిస్తూ సరస్వతి ఫౌండేషన్ ముందుకు నడుస్తుంది పెదకాకాని మండలం పెదకాకాని గ్రామానికి చెందిన కూరపాటి సరస్వతి చైర్ పర్సన్ గా 2019 లో ఏర్పడిన సరస్వతి ఫౌండేషన్ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలుస్తుంది సరస్వతి ఫౌండేషన్ ఫౌండర్ సరస్వతి ఆధ్వర్యంలో 60 మంది గంగిరెద్దుల నిరుపేద కుటుంబాలకు దుప్పట్లు, నిత్యావసర సరుకులు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండర్ సరస్వతి మాట్లాడుతూ పేదలకు సహాయం చేయాలనే ఉద్దేశంతో ఈ సరస్వతి ఫౌండేషన్ స్థాపించానని అప్పటినుండి తనకున్న పరిధిలో పేదలకు అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. సమాజంలో పేదరికం రూపుమాపాలంటే ప్రతి ఒక్కరూ తమ తోటి వారికి సహాయపడే గుణాన్ని అలవర్చుకోవాలని కోరారు ఈ ఫౌండేషన్ ముందుకు తీసుకెళ్లడానికి దాతలు సహకరించాలని కోరారు.భగత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రులు సందర్భంగా చండీహెూమం:



తెనాలి మేజర్ న్యూస్: కనకదుర్గ అమ్మవారి దేవీనవరాత్రులు సందర్భముగా, స్థానిక మారిస్ పేట లోని శ్రీ కోదండరామ స్వామి వారి దేవస్థానం (అప్పల స్వామి గుడి) నందు శుక్రవారం మహిషాసుర మర్దిని అవతారం సందర్భంగా, ఎంతో ప్రాశస్త్యమైన చండీ హెూమం నిర్వహించారు , అలాగే సరస్వతి అవతారం రోజున, బాలపూజ జరిపించి,పిల్లలకు పుస్తకాలు,పెన్నులు,ఎరేజర్లు, స్కేలు, చాక్లెట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు , గురువారం లలితా సహస్ర హెూమం జరిపారు , శుక్రవారం 9వ రోజు ఎంతో శాస్త్రోక్తంగా భక్తులచే చండీ హెూమం నిర్వహించటం జరిగిందని , అప్పల స్వామి గుడిలో మొదటిసారి శరన్నవరాత్రి వేడుకలు జరిపిస్తున్నామని , భక్తులందరూ ఎంతో సహకరిస్తున్నారని , ఇలాగే ప్రతి ఏటా వైభవోపేతంగా శరన్నవరాత్రి వేడుకలు నిర్వహిస్తామని, ఆలయ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన జడ్పీ చైర్మన్ క్రిస్టీనా..



గుంటూరు మేజర్ న్యూస్: విజయ దశమి తో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఉమ్మడి గుంటూరు జిల్లా జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీమతి హెని క్రిస్టినా అన్నారు.తొమ్మిది రాత్రులపాటు రాక్షసులను వెంటాడి, సంహరించి ంది. చివరికి పదో రోజున రాక్షసులపై విజయం సాధించింది. దానికి గుర్తుగా దసరా, విజయదశమిని జరుపుకుంటున్నాం. మనలోని దుర్గుణాలే రాక్షసులు, మన లోని దైవాంశే ఆ మహాశక్తి. ఆ శక్తిని గుర్తించి, ఆరాధించి తద్వారా మనలోని దుర్గుణాలను తొలగించమని వేడుకోవడమే దుర్గా నవరాత్రుల పూజలోని అంతరార్థం. అసత్యంపై సత్యం సాధించిన విజయం.. అధర్మంపై ధర్మ సాధించిన విజయం... అధైర్యంపై ధైర్యం సాధించిన విజయం.. అందుకే మనకు ఇది ముఖ్యమైన రోజు... లిత విజయదశమి రోజున ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజలందరికీ ఆ దుర్గాదేవి చల్లని దీవెనలు ఆశీర్వాదాలు ఉండాలని కోరుకుంటున్నాను అని తెలిపారు.

## దసరా శుభాకాంక్షలు తెలిపిన ఐజీ, ఎస్పీ

గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: గుంటూరు రేంజ్ ఐజీ సర్వ శ్రేష్ఠ త్రిపాఠి విజయ దశమి శుభాకాంక్షలు తెలియజేశారు. గుంటూరు రేంజ్ జిల్లాలు గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో నివసిస్తున్న ప్రజలందరికీ, పోలీసు అధికారులు, సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు విజయ దశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో దసరా పర్వదినాన్ని జరుపుకోవాలని ప్రతి ఒక్కరి పై అమ్మ వారి ఆశీస్సులు వుండాలని ఐ.జి ఆకాంక్షించారు. అలాగే గుంటూరు జిల్లా ప్రజలకు, పోలీసులకు ఎస్పీ సతీష్ కుమార్ దసరా శుభాకాంక్షలు తెలిపారు. విజయాలకు చిహ్నమైన ఈ విజయదశమి అన్ని రంగాల్లో అందరికి విజయం చేకూరాలని , సుఖ సంతోషాలతో ఆనందంగా దసరా పండుగను జరుపుకోవాలని ఎస్పీ సతీష్ కుమార్ ఆకాంక్షించారు.

# ఈ.డబ్ల్యూ.ఎస్ రిజర్వేషన్లు నిలుపుదల చేయాలి:బి.సి సంక్షేమ సంఘం

**తెనాలి టౌన్ న్యూస్:** రాజ్యాంగ ప్రకరణలు 15(4),16(4) ప్రకారం,సాంఘీకంగా, విద్యాపరంగా వెనకబడిన వర్గాలకు మాత్రమే రిజర్వేషన్లు వుండాలని చెబుతుంటే,అగ్ర కుల పేదలకు, ఆర్థిక వెనుకబాటుతనం ఆధారంగా, ఈ.డబ్ల్యూ.ఎస్ రిజర్వేషన్లు పేరిట కేంద్ర ప్రభుత్వం 10% రిజర్వేషన్లు ఇవ్వటాన్ని, ఆంధ్రప్రదేశ్ బి.సి సంక్షేమ సంఘం వ్యతిరేకిస్తుందని,రాజ్యాంగ విరుద్ధమైన ఈ రిజర్వేషన్లు ను నిలుపుదల చేయాలని,రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు ఒక ప్రకటనలో, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రిజర్వేషన్లు 50%మించకూడదన్న సుప్రీంకోర్టు పరిమితి, 10% ఈ.డబ్ల్యూ.ఎస్ రిజర్వేషన్లు తో మించిపోతుంటే, ఈనాడు ఈ.డబ్ల్యూ.ఎస్ రిజర్వేషన్లు సమర్థించిన సుప్రీంకోర్టు, తన తీర్పును తానే అతిక్రమించినట్లు కాదా?అన్నారు. అసలు అగ్రకులపేదలు ఎవ్వరు అడగకుండానే,ఎట్టి నిరసన కార్యక్రమాలు చేపట్టకుండానే, వారికంత ప్రాధాన్యతనిచ్చి, కేంద్రం 103 వ రాజ్యాంగ సవరణచేసి మరీ, 10% శాతం ఈ.డబ్ల్యూ.ఎస్ రిజర్వేషన్లు ఇవ్వటం, బి.సి లకు నష్టం చేయటానికేనని వారు మండిపడ్డారు.అగ్రకుల వర్గాలకుచెందిన ప్రజలలో 10శాతం మించి పేదలు ఉండరన్నారు. 54శాతం ఉన్న బి.సి లకు 27శాతం రిజర్వేషన్లు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం, కేవలం 1నుండి 3శాతానికి మించని అగ్రకుల పేదలకు 10% రిజర్వేషన్లు ఏరకంగా ఇస్తుందని వారు ప్రశ్నించారు.నిజంగా ప్రభుత్వాలకు,



అగ్రకులపేదల, ఆర్థికభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే, బడ్జెట్ లో నిధులు కేటాయించి,ప్రతేక పధకాల ద్వారా, ఆర్థికఅభివృద్ధికి తోర్పాడాలే తప్ప,రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా,ఈ.డబ్ల్యూ.ఎస్ రిజర్వేషన్లు ఇవ్వటం భావ్యం కాదన్నారు. ఈ కార్యక్రమం లో, బి.సి సంక్షేమ సంఘ అధ్యక్షులు కేశన శంకరరావు, కుర్రా శ్రీను, పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు

# శాంకరీమాతకు... జే జేలు



లాలుపురం (గుంటూరు రూరల్), మేజర్ న్యూస్: గుంటూరు రూరల్ మండలం లాలు పురం గ్రామంలోని శ్రీ శాంకరిమాత అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రులు ఘనంగా జరుగుతున్నాయి. ప్రతిరోజు ప్రత్యేక పూజలు, అలంకారాలను ఏర్పాటు చేస్తున్నారు. సాయంత్రం మహిళలచే సామూహిక కుంకుమ పూజలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక అలంకారం పూజలు జరిపారు. సాయంత్రం సామూహిక కుంకుమార్చన, భజన కార్యక్రమాలను కొనసాగించారు. కుంకుమ పూజ చివరి రోజు కావడంతో మహిళా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది.

శనివారం ప్రత్యేక పూజలు, సామూహిక కు మార్చన అన్నదానం కార్యక్రమం జరుగుతుందని కమిటీ సభ్యులు తోట శంకర్రావు తెలిపారు. సాయంత్రం అమ్మవారి లడ్డూ వేలం పాట, అనంతరం అమ్మవారి గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమాలను కమిటీ సభ్యులు ఆళ్ళ వీరభద్రరావు, తోట శ్రీనివాసరావు, శృంగారపు ఏసుబాబు, గన్నిశెట్టి ఏసుబాబు, మేడా రామారావు, బిల్లా సాయిబాబు, మిద్దె%శీ% పవన్ కుమార్ తదితరులు పర్యవేక్షిస్తున్నారు. పూజా కార్యక్రమాలను ఆలయం ప్రదాన అర్చకులు శివ ప్రసాద్ శర్మ నిర్వహిస్తున్నారు.

# బ్లడ్‌బ్యాంక్‌తో జిల్లా ప్రజలకు మేలు





## నరసరావుపేట ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు

**పల్నాడు మెడికల్:** బ్లడ్ బ్యాంక్ తో జిల్లా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని,బ్లడ్ బ్యాంక్ అభివృద్ధికి,వారు నిర్వహించే కార్యక్రమాలకు తనవంతు చేయూతను ఇస్తానని నరసరావుపేట ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు అన్నారు.శుక్రవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ ను ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు సందర్శించారు.ఈ కార్యక్రమానికి ప్రభుత్వ ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ ఛైర్మన్ డాక్టర్ లక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, సీనియర్ నాయకులు కపలవాయి విజయ్కుమార్, సూపరింటెండెంట్ డాక్టర్ మంత్రు నాయక్, రెడ్ క్రాస్ ప్రతినిధులు డా.కంజుల జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ 200 పడకల సామర్థ్యం ఉన్న వైద్యశాలలో బ్లడ్ బ్యాంక్ విశేషమైన సేవలను అందిస్తుందన్నారు.వెయ్యి ప్యాకెట్ల బ్లడ్ నిల్వలతో పాటు ప్లేట్లెట్స్,ప్లాస్మా వంటి వాటిని సేకరించే అవకాశం ఉండటంతో డెంగ్యూ,హిమోఫిలియా, తలసేమియా,రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో ఎంతో మేలు జరుగుతుందన్నారు.అనంతరం బ్లడ్ కలెక్షన్ వ్యాన్ ఎమ్మెల్యే డా.చదలవాడ నడిపారు.

## జనసేన కార్యాలయంలో ప్రత్యేక అలంకారం

**లాలుపురం(గుంటూరు రూరల్) మేజర్ న్యూస్:** గుంటూరు నగర శివారు లాలుపురం జనసేన పార్టీ కార్యాలయంలో దసరా శరన్నవరాత్రులు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా శుక్రవారం అమ్మవారికి పూలతో ప్రత్యేక అలంకారాన్ని ఏర్పాటు చేశారు. ప్రత్యేక పూజలు, భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.



## గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శ్రీమతి గల్లా మాధవి



**గుంటూరు సిటీ 11, మేజర్ న్యూస్:**విజయాలకు కారకమైన దశమి విజయదశమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ దసరా పండగును ఇంటిల్లిపాది "సుఖ,సంతోషాలతో" జరుపుకోవాలని ఆకాంక్షించారులి. చెడు మీద మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ , ప్రజలకు మరియు రైతులకు కర్షకులకు శ్రామికులకు, అన్ని వర్గాల ప్రజలకు మీ జీవితాల్లో కొత్త వెలుగులు తీసుకురావాలని కోరుకుంటున్నానని ఎమ్మెల్యే గళ్ళ మాధవి పేర్కొన్నారు. లోకంలోని ప్రజలందర్నీ రక్షించే దుర్గామాత నియోజకవర్గ ప్రజలకు సుఖ శాంతులు ఇవ్వాలని ఎమ్మెల్యే గళ్ళ మాధవి అభిలాషించారు.

## లిక్కర్ నో స్టాక్..!

ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం నూతన మద్యం పాలసీని తెరమీదకు తీసుకురాగా.. రెండు వారాలుగా పల్నాడు, గుంటూరు జిల్లాల్లో మద్యం కృత్రిమ కొరత ఏర్పడింది. మొదట్లో దుకాణాల్లో పనిచేసే ఉద్యోగులు ఆందోళనకు దిగడంతో విక్రయాలకు అంతరాయం ఏర్పడింది. పోయే ఉద్యోగం ఉంటే ఎంత, పోతే ఎంత అనుకుని అందిన కాడికి మద్యం నిల్వలను బెల్టు షాపులకు తరలించారు వైన్ షాప్ నిర్వాహకులు . ప్రతి బాటిల్‌పై రూ.10 నుంచి రూ.25 వరకు బ్రాండ్‌ను బట్టి అదనంగా వసూలు చేశారు.. చేస్తున్నారు కూడా.. మరో రెండు, మూడు రోజుల్లో ప్రభుత్వ మద్యం దుకాణాలు పూర్తిగా మూతబడతాయి. ప్రభుత్వ దుకాణాల్లో విక్రయాలపై ఆంక్షల్ని లెక్క చేయడం లేదు. గూడెమ్స్ నుంచి మద్యం దుకాణాలకు సరఫరా చేసే బ్రాండ్ల సంఖ్య కూడా తగ్గిపోయింది. దుకాణాలకు బదులు బార్‌లకు సరఫరా చేయడం మేలని ఎక్సైజ్ అధికారులు భావిస్తున్నారని తెలిసింది. దీంతో సేల్స్ ఎక్కువగా ఉండే బ్రాండ్లు మద్యం దుకాణాల్లో కనిపించడం లేదు. దసరా పండుగను ఉత్సాహంగా చేసుకునే అసంఘటిత రంగ కార్మికుల జేబులకు ఈ రూపంలో చిల్లు పడుతోంది.

**బార్లకు కాసుల పంట..** మరోవైపు ప్రైవేట్ మద్యం దుకాణాలకు లైసెన్స్‌ల కేటాయింపు ప్రక్రియ దసరా నాటికి కొలిక్కి తేవాలని భావించినా మద్యం సిండికేట్ల దెబ్బతో దరఖాస్తుల సంఖ్య తగ్గింది. ఇక గడువు తేదీ పొడిగించక తప్పలేదు. నిన్నటితో మద్యం దుకాణాలకు టెండర్లు వేసే గడువు ముగిసింది. దుకాణాల లాటరీ ప్రక్రియను అనుకున్న గడువులోగా పూర్తి కాలేదు. దీంతో గత రెండు వారాలుగా బార్ అండ్ రెస్టారెంట్లకు కాసుల వర్షం కురుస్తోంది. ఎక్సైజ్ శాఖ కూడా వాటినే ప్రోత్సహిస్తోందని వాదనలు వినబడుతున్నాయి . దీంతో ప్రతి క్వార్టర్ మీద ధర పెంచేసినా.. ఎక్సైజ్ అధికారులు కనీసం పట్టించుకోవటం లేదు.

## పవర్ లిఫ్టింగ్ విజేత కు సన్మానం:



**తెనాలి రూరల్ న్యూస్:** దక్షిణాఫ్రికాలోని సన్ సిటీ లో జరిగిన కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొని కాంస్య పతకం సాధించిన, కటేవరం గ్రామానికి చెందిన నాగం జ్ఞాన దివ్యను , అదేవిధంగా నందివెలుగు గ్రామ వాస్తవ్యులు తూర్పుగోదావరి జిల్లా పిఠాపురంలో సీనియర్ సివిల్ జడ్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్న మన్నవ బాబు ని, నవ యాన బౌద్ధ సంగీతి ఆధ్వర్యంలో జై భీమ్ యూత్ కట్టేవరం. శుక్రవారం నాడు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా, గ్రామానికి చెందిన జ్ఞానదివ్య, భవిష్యత్ లో ఇలాంటి విజయాలు మరెన్నో సాధించాలని, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు .ఈ కార్యక్రమంలో బుద్ధిష్ట సొసైటీ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు కేకే బోధి, గ్రామ సర్పంచ్ బండి కళ్ళ ప్రసాద్, కంచర్ల ఏడుకొండలు,సలగాల ఏబు,డాక్టర్ కారుమంచి రవి, మట్ల రాంబాబు,కొచ్చర్ల రవికుమార్,డాక్టర్ పిల్లి వాసు, పిల్లి సుగుణ,మధిర నాగరాజు, బొనిగల రవి, మరియు గ్రామ పెద్దలు పాల్గొని ఘనంగా సత్కరించడం జరిగింది.

## ధనలక్ష్మి అలంకారంలో, శ్రీ అష్టలక్ష్మి అమ్మవారు



**తెనాలి మేజర్ న్యూస్:** దసరా నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా, పట్టణంలోని కొత్తపేట శ్రీ అష్టలక్ష్మి అమ్మవారి దేవాలయం నందు శుక్రవారం సందర్భంగా శ్రీ అష్టలక్ష్మి అమ్మవారికి ధనలక్ష్మి అలంకారము జరిగినది.శ్రీశ్రీశ్రీ దండి స్వామి వారి ఆశీస్సులతో, కొత్త సుబ్రమణ్యం ఆధ్వర్యంలో ప్రధానార్చకులు నల్లూరి శ్రీరామ చక్రవర్తి ఈ కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భముగా, భక్తులు ఉదయం నుండి, అమ్మవారిని దర్శించుకుని, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ, ప్రసాదం పంపిణీ చేశారు.

## నియోజకవర్గ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు : ఎమ్మెల్యే యరపతినేని



**పిడుగురాళ్ళ, మేజర్ న్యూస్:** చెడు మీద మంచి, దుష్టశక్తుల మీద దైవ శక్తి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే పండుగ దసరా పండుగ. నియోజక వర్గంలోని అన్ని వర్గాలకు చెందిన ప్రజలు అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో తులతూగాలని ఆ దుర్గాదేవిని ప్రార్థిస్తున్నానని గురజాల శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి రావాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ దసరా పండుగను అందరూ అత్యంత భక్తి శ్రద్ధలతో, ఆనందంగా కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని కోరుకుంటూ గురజాల నియోజకవర్గ ప్రజానీకానికి యరపతినేని దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## విజయ దశమి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా ప్రజలందరు వారి కుటుంబ సభ్యులతో సంతోషంగా విజయదశమి పండుగను ఘనంగా జరుపుకోవాలని పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. అదేవిందంగా పల్నాడు జిల్లాలోని పోలీసు అధికారులు మరియు సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు కూడ ఎస్పీ కంచి శ్రీనివాసరావు విజయ దశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతీ ఒక్కరూ సుఖసంతోషాలతో దసరా పర్వదినాన్ని జరుపుకోవాలని కోరారు. జిల్లాలో పని చేస్తున్న అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కరి పై అమ్మ వారి ఆశీస్సులు వుండాలని పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆకాంక్షించారు.

## సరస్వతి దేవి అలంకరణలో దర్శనమిచ్చిన శ్రీ జ్ఞానసరస్వతి



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలోని వినుకొండ వైపు వెళ్ళు బైపాస్ రోడ్డు ప్రక్కన వెంచే సియున్నా శ్రీ జ్ఞానసరస్వతి దేవాలయంలో ఆరవ వార్షిక దేవి శరన్నవ రాత్రుల మహోత్సవ వేడుకలు తొమ్మిదవ రోజైనా శుక్రవారం వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు చివుకుల అన్నపూర్ణయ్య సిద్ధాంతి శ్రీ జ్ఞాన సరస్వతి దేవిని సరస్వతిదేవిగా అలంకరణ చేసి విశేష పూజలు నిర్వహించారు. పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజరై సరస్వతి దేవిని దర్శించుకొని పూజలు నిర్వహింవి తీర్థ ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులు జ్ఞాన సరస్వతి దేవి అమ్మ వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాన్ని స్వీకరించి కృపకు పాత్రులు కావాలని ఆలయ చైర్మన్ అన్నపుర్ణయ్య, ప్రెసిడెంట్ డాక్టర్ కంజుల జగన్మోహనరెడ్డి కోరారు.

## దుర్గతి నాశిని.. మహాశక్తి మహిషాసుర మర్దిని



**రెంటచింతల మేజర్ న్యూస్ :** దేవి ఆరాధనలతో సాగిన నవరాత్రులు ముగింపు దశకు చేరుకున్నాయి. శరన్నవరాత్రులలో చివరి తొమ్మిదో రోజు ఆశ్వయుజ శుద్ధ నవమి ఎంతో మహిమాన్వితమైనది కావడంతో అమ్మవారు పలు ఆలయాలు , మండపాలలో మహిషాసుర మర్దిని అలంకారంలో దర్శనమిచ్చారు. అసుర ప్రవృత్తిని అణచివేసే మహాశక్తి మహిషాసుర మర్దిని. లోక కంటకుడైన మహిషాసుర్ని వధించటానికి దేవతలందరూ తమ తమ శక్తులను ధారపోయడంతో జగన్మాత ఈ రూపం దాల్చిందని పురాణాలు చెబుతున్నాయి. ఉగ్రరూపంతో, చేతిలో త్రిశూలం, సింహవాహినియైన అమ్మవారు దుష్ట శిక్షణ గావిస్తున్నట్లుగా భక్తులకు దర్శనమిస్తోంది. మహిషాసుర మర్దిని స్తోత్రం, లలితా సహస్రనామ స్తోత్రంతో భక్తులు షోడశోపచార పూజలు చేసి అమ్మవారి కరుణాకటాక్షాలు కోరారు. స్థానిక వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయం, రామాలయం, చౌడేశ్వరి ఆలయం, ఉట్ల స్తంభాలు మండపం, పాల్వాయి జంక్షన్ కనకదుర్గ గుడి, సత్రశాల ఆలయాల్లో జరిగిన దేవీ ఆరాధన కార్యక్రమాల్లో మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి కుంకుమార్చన పూజలు చేశారు. భక్తులు అమ్మవారికి చీరలు, పసుపు, కుంకుమ, నైవేద్యాలు సమర్పించారు. నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ చిత్తశుద్ధితో అమలు చేస్తున్నాం

### వినుకొండలో 6 నూతన బస్సులను ప్రారంభించిన మంత్రి మండిపల్లి, ఎమ్మెల్యే జీవీ






**వినుకొండ మేజర్ న్యూస్:** ఎన్నికలకు ముందు మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో అమ లు చేస్తూ వస్తున్నామనీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు లు అన్నారు.. జగన్ అయిదేళ్ల పాలనలో సంక్షేమం ముసుగులో అభివృద్ధిని పడకేయించారని ఆవేదన వ్యక్తం చేశారు. శు క్రవారం వినుకొండ ఆర్టీసీ డిపో పరిధిలో 6 కొత్త బస్సులను శుక్రవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్యే జీవీ జెండా ఊపి ప్రారంభించారు. వినుకొండ-హైదరాబాద్ కు అధునాతన సౌకర్యాలతో కూడిన 2 ఇంద్ర బస్సులతో పాటు వినుకొండ-విజయవాడకు 4 ఎక్స్‌ప్రెస్ బస్సులను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మొక్కలను నాటారు. ఆర్టీసీ బస్టాండ్, గ్యారేజీతో పాటు శిథిలావస్థకు చేరిన క్వార్టర్స్‌ను పరిశీలించారు. వినుకొండలో కొత్త బస్టాండ్, రవాణాశాఖ కార్యాలయంతో పాటు క్రీడా స్టేడియాన్ని నిర్మించాలని కోరుతూ మంత్రి రాంప్రసాద్‌రెడ్డికి ఎమ్మెల్యే జీవీ వినతిపత్రం అందజేశారు. కొత్త బస్టాండ్ నిర్మాణానికి రూ.15 కోట్లు, ఎన్నెస్పీ మైదానంలో స్టేడియం, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి రూ.5 కోట్ల నిధులు కేటాయించాలని, వినుకొండలో బ్రేక్ ఇన్‌స్పెక్టర్ యూనిట్ ఆఫీస్ ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడిన మంత్రి రాంప్రసాద్‌రెడ్డి తెలుగుదేశం పార్టీ ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. పింఛన్లు, నైపుణ్య గణన, ఉచిత ఇసుక, అన్నా క్యాంటీన్లు, డీఎస్సీ ఇలా అన్నింటికీ చర్యలు తీసుకున్నామని గుర్తు చేశారు. దీపావళి రోజు మహిళకు 3ఉచిత సిలిండర్ల పథకం అమల్లోకి వస్తుందని అతి త్వరలోనే ఆడబిడ్డలకు చేయూత, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ప్రారంభిస్తామన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పెద్దఎత్తున ఉద్యోగాల కల్పనకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్న మంత్రి విశాఖలో దిగ్గజ టీసీఎస్ ద్వారా 10వేల మందికి ఉద్యోగాలు కల్పించబోతున్నామన్నారు. త్వరలోనే ప్రభుత విభాగాల్లోనూ పెద్ద ఎత్తున నోటిఫికేషన్లు ఇచ్చి ఉద్యోగాలు భర్తీ చేపడతామన్నారు. కేంద్ర సహకారం కూడా ఉండడంతో వచ్చే 5ఏళ్లు సంక్షేమం, అభివృద్ధి మేళవింపుగా సుపరిపాలన అందిస్తామన్నారు. పోలవరానికి రూ.2,348 కోట్ల అడ్వాన్స్ నిధులు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి, పట్టుదలకు నిదర్శనమని, అమరావతి రింగ్ రోడ్డుకు అనుమతులు సాధించారు, వ్యయాన్ని భరించేలా కేంద్రాన్ని ఒప్పించారన్నారు. జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో గాలికొదిలేసిన రోడ్ల గుంతలను పూడ్చటానికే రూ.300 కోట్ల ఖర్చవుతుందని, కొత్త రహదారుల నిర్మాణానికి కూడా చంద్రబాబు నిధులు ఇవ్వబోతున్నారని చెప్పారు. ఆరోగ్యశ్రీపై రూ.3 వేల కోట్ల బకాయిలు పెట్టిపోతే కూటమి ప్రభుత్వం చెల్లించిందని, వైసీపీ ప్రభుత్వంలో ఎందుకు ఇవ్వలేకపోయారో సమాధానం చెప్పాలన్నారు. ఇవన్నీ తెలిసీ జగన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధిని కళ్లు ఉండీ చూడలేని కాబోది లా గుడ్ బుక్ పేరిట గుడ్డి పుస్తకాలు రాస్తానంటున్నా డని, అతడు రాసేది గుడ్ పుస్తకం కాదని ఓ గుడ్డి పుస్తకమని ఎద్దేవా చేశారు. జగన్‌రెడ్డి పాలనలో ఎన్నో పరిశ్రమలు పారిపోయాయని, మాది మంచి ప్రభుత్వం కాబట్టే జగన్ హయాంలో పారిపోయిన పరిశ్రమలు తిరిగి వస్తున్నాయని, టీసీఎస్, లూలు వంటివి రాష్ట్రానికి వస్తున్నాయన్నారు. ఇవాళ చంద్రబాబు మళ్లీ చంద్రన్న బీమా తీసుకొస్తున్నారని, 3 కోట్ల 7లక్షలమందికి బీమా రక్షణ అందించనున్నారని తెలిపారు. ప్రమాదవశాత్తు చనిపోతే 10 లక్షల రూపాయలు, సహజమరణానికి 2లక్షలు బీమా వస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మద్యం దుకాణాల దరఖాస్తుల స్వీకరణ

**ఈపూరు మేజర్ న్యూస్:** నూతన మద్యం విధానం లో భాగంగా ఈపూరు ప్రోహిబిషన్,ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మూడు మండలాల్లో మొత్తం 09 మద్యం దుకాణాలకు గాను ఆన్లైన్ ఆఫ్లైన్ ద్వారా 238 దరకాస్తులు వచ్చినట్లు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ డి వెంకటేశ్వర్లు, సబ్ ఇన్స్పెక్టర్ కే శ్రీనివాసులు తెలిపారు.రొంపిచర్ల మండలం లో నాలుగు మద్యం దుకాణాలకు గాను 50, బొల్లాపల్లి మండలం లో మూడు మద్యం దుకాణాలకు గాను 112,ఈపూర్ మండలం లో రెండు మద్యం దుకాణాల కు గాను 76 దరఖాస్తు లు వొచ్చాయని తెలిపారు.పూర్తి చేసిన దరఖాస్తులు ఈపూరు లోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో అందజేసారన్నారు. ఏ మద్యం దుకాణానికి ఎన్ని అప్లికేషన్లు వచ్చాయో వెబ్సైట్ ద్వారా తెలుసుకోవచ్చని వారు తెలియజేశారు.

# వరద బాధితులకు సీఎం సహాయ నిధికి విరాళాల అందజేత





**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** ఇటీవల బుడమేరు వరదలకు సర్వం కోల్పోయిన విజయవాడ వరద బాధితులకు కావాల్సింది దొంగప్రచారాలు కాదు, సాయం అన్నారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. విపత్తు సంభవించిన రోజు నుంచి బాధితులకు ప్రభుత్వం తరఫున ఉదారంగా సాయ అందిస్తున్నామని, అప్పుడు అడ్రెస్ లేని వైకాపా, జగన్ ఇప్పుడు తప్పుడు ప్రచారాలు చేయ డాన్ని ప్రజలే చీత్కరించుకుంటున్నా రన్నారు. విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి చిలకలూరిపేట నియోజకవర్గంలోని వివిధ సంస్థల ప్రతినిధులు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు రూ.20,36,116 విరాళాన్ని అందించారు. విరాళాలకు సంబంధించిన చెక్కులను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శు క్రవారం ఉండవల్లిలో మంత్రి నారా లోకేష్‌ను కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మీడియాలో మాట్లాడిన ఆయన వరదబాధితుల పేరిట బురదరాజకీయం చేస్తున్న వైకాపా నేతలు ముందు వారి అధినేత జగన్ ప్రకటించిన సాయం ఏమైంది, ఎంతమందికి లబ్ది చేకూర్చారో చెప్పాలన్నారు. నిత్యావసరాల నుంచి పరిహారం అందించడం వరకు యుద్ధప్రాతిపదికన ప్రభుత్వం చేపట్టిందని దేశం మొత్తం కొనియాడుతున్న విషయం బ్లూబ్యాచ్‌కు మాత్రం కనిపించకపోవడం విచారకరమన్నారు. ఒయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్స్ రూ.5 లక్షలు, చిలకలూరిపేట ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ రూ.3.35 లక్షలు, చైతన్య లిటిల్ టాలెంట్ స్కూల్ రూ.2.50 లక్షలు, విజేత స్కూల్ గుంటూరురూ. 2.50 లక్షలు, షేక్ అబ్దుల్ బాషా రూ.లక్ష, అశోక్ కాఫీ అండ్ జనరల్ స్టోర్ రూ.లక్ష, కొమ్మినేని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ రూ.లక్ష, కల్లి వీరారెడ్డి రూ.లక్ష, శ్రీ చిలకలూరిపేట విద్యా సంఘం రూ.లక్ష, కొలిశెట్టి నాగరంగనాథ్ రూ.లక్ష, రంగనాధుల నాగేశ్వరరావు రూ.51,116, సీహెచ్ దుర్గారావు పార్వతీ రూ.50 వేల చొప్పున విరాళాలు అందించారు.

# ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలి

## తెదేపా విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న లావు, ప్రత్తిపాటి, ఆలపాటి



**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను భారీమెజార్టీతో గెలిపించాలని నరసరావుపేటఎంపీ లావు శ్రీకృష్ణదేవ రాయలు, స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పిలుపునిచ్చారు. 120 రోజుల్లోనే దేశంలో ఎక్కడా జరగని విధంగా పనులు చేశామని యువతకు చెప్పిమరీ ఓట్లు అడగాలని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. గురువారం రాత్రి చిలకలూరిపేటలోని ప్రత్తిపాటి గార్డెన్స్‌లో ఎమ్మెల్యే ప్రత్తిపాటి ఆధ్వర్యంలో తెదేపా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి, రతన్ టాటా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రతన్ టాటా మృతికి సభావేదికగా సంతాపం తెలిపారు. అనంతరం అర్హులైన పట్టభద్రుల ఓటు నమోదుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. తెదేపా, జనసేన, భాజపా నాయకులు, కార్యకర్తలు స్పందించి పట్టభద్రులంతా నమోదయ్యేలా చూడాలన్నారు. మొదట మాట్లాడిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి ఐదేళ్లు ఆలపాటి రాజేంద్రప్రసాద్ అవిశ్రాంతంగా పోరాడారని, ఆయనను గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబు ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేశారన్నారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల 33అసెంబ్లీ స్థానాల పరిధి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆలపాటిని ఎంపిక చేసినందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌కు అభినందనలు తెలుపుతున్నట్లు చెప్పారు. కార్యకర్తలను ఆదుకోవడమే ధ్యేయమని, అందులో ఎటువంటి పక్షపాతం లేదన్నారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలుతో కలిసి ఈ నియోజకవర్గంలో ఐదేళ్లలో అందరికీ న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. రూ.3 వేల పింఛన్ రూ.4 వేలు, రూ.6 వేలు, రూ.15 వేలకు పెంచి ఇస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు ఉండబట్టే ఈ పథకాలు అమలు చేస్తున్నామని, జగన్‌రెడ్డి చేసిన అప్పులకు ఈ పింఛన్లు, జీతాలు ఇచ్చే పరిస్థితి ఉండేది కాదన్నారు. 33 నియోజకవర్గాల్లో ఓటు నమోదును పోటీపడి చేర్చాల్సిన అవసరం ఉందని, ఈసారి చిలకలూరిపేట నుంచి వీలైనంత ఎక్కువగా 20 వేల నుంచి 25 వేల మధ్య చేర్చగలిగి కూటమి అభ్యర్థి రాజేంద్రప్రసాద్‌కి వేయించ గలిగితే 33 నియోజకవర్గాల్లో చిలకలూరిపేట నియోజకవర్గం ముందు వరుసలో నిలిచే అవకాశం ఉందన్నారు. ఇది పూర్తయిన తర్వాత పార్టీ సభ్యత్వాలు కూడా చేయించా లన్నారు. అనంతరం మాట్లాడిన ఎంపీ ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు తన చిన్నప్పుడు ఆలపాటి రాజా సాంకేతిక విద్యా శాఖ మంత్రిగా పనిచేశారని, 31 ఏళ్లకే ఉమ్మడి రాష్ట్రానికి మంత్రి అయ్యారని, ఆయనకు చాలా అనుభవం ఉందని, ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆయనకు మనమంతా సహకరించాలని పిలుపునిచ్చారు. పల్నాడు జిల్లాలోని 7 నియోజకవర్గాల్లో ఓటు నమోదు కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేపట్టాలన్నారు. వీలైనంత ఎక్కువమందిని ఓటరుగా నమోదు చేసే బాధ్యత తమదని, తనతోపాటు 7 నియోజక వర్గాల ఎమ్మెల్యేలు, కార్యకర్తలు బాధ్యతతో పనిచేస్తారని చెప్పారు. గడిచిన ఐదేళ్లలో చేసిన దోపిడీకి రూ.4-5 కోట్లు వెనక్కి ఇచ్చారని, ఈ ప్రభుత్వంలో కూడా అలా జరగకూడదనే వెనక్కి ఇచ్చేలా చేశామన్నారు. ఎవరైనా దోపిడీ చేస్తే పరిహారాన్ని వెనక్కి చెల్లించాల్సిందేనని చెప్పారు. తప్పుచేసిన ఎవరైనా పరిహారం చెల్లించాల్సిందేనని, కేసులు పెట్టి హింసించడం తనతోపాటు ప్రత్తిపాటికి ఆసక్తి లేదన్నారు. ఎవరికైతే అన్యాయం జరిగిందో వారికి న్యాయం చేయమనే చెబుతున్నామన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి, మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా ఎంపిక చేసిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి, మంత్రి లోకేష్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. తనకు ఎన్నో ఏళ్ల నుంచి చిలకలూరిపేటతో అవినాభవ సంబంధం ఉందన్నారు. తెలుగుదేశం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీతో పాటు తమను కూడా కాపాడిన వ్యక్తి ప్రత్తిపాటి పుల్లారావు అని తెలిపారు. తామంతా కలిసి పనిచేసి 2014 ఎన్నికల్లో జిల్లాలో పార్టీని గెలిపించామన్నారు. వైసీపీ పాలన వల్లన రాజధాని లేనిరాష్ట్రంగా, ప్రాజెక్టులు, పరిశ్రమలు లేని రాష్ట్రంగా, అత్యాచారాలు, అగాథాలు ఏర్పడిన రాష్ట్రంగా, గంజాయి వనం రాష్ట్రంగా చేసిన నాయకత్వాన్ని గత ఐదేళ్లలో చూశామన్నారు. వ్యవస్థలను ఎన్ని విధాలుగా నిర్వీర్యం చేయాలో అన్నివిధాల చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ ఎలాంటి సందర్భంలో ఎన్నికలు జరిగినా కూడా మరోసారి పొరపాటు చేయకూడదన్నారు. జగన్‌రెడ్డిది విచిత్రమైన స్వభావమని, ఇలాంటి విషపురుగులను ఎక్కడా కూడా రాకుండా చూడాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉందన్నారు.

# రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వాలు విఫలం : సిపిఐ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి



**మాచర్ల మేజర్ న్యూస్:** పత్తి రైతులను ఆదుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సిపిఐ మాచర్ల ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాస రెడ్డి అన్నారు.పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో లో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్నామంటూ గొప్పలు చెప్పుకునే ప్రభుత్వాల ప్రకటనలు వాస్తవ రూపాన్ని దాల్చడం లేదన్నారు. క్వింటా పత్తికి రూ.7500లు మద్దతు ధరగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు ఆంధ్ర, తెలంగాణ ప్రభుత్వాలు ఎందుకు పాటించడం లేదో సమాధానం చెప్పాలన్నారు. ప్రభుత్వానికి ఆదాయం తెచ్చిపెట్టే మద్యం దుకాణాల టెండర్ల విషయంలో నిర్దిష్ట సమయానికి పూర్తిచేయాలని ఉరుకులు పరుగులు పెట్టే పాలకులు, రైతుకు మద్దతు ధర ప్రకటించి అమలు చేసే విషయంలో నిర్లక్ష్యం చేయడం దుర్మార్గమన్నారు. దసరా, దీపావళి నాటికే పంటలో మూడు వంతుల పత్తి రైతుల ఇంటికి చేరుతుందని, ప్రభుత్వాలు సిసిఐ ద్వారా కొనుగోలు చేయకపోవడంతో క్వింటా రూ.5వేలకే దళారులకు అమ్ముకోవాల్సి వస్తుందన్నారు. క్వింటా పత్తికి సుమారు రూ. 15 వందలు కూలి రేటు అవుతుందని, తక్కువ ధరకు అమ్మితే ఇక ఎరువులు, పురుగు మందులు పెట్టుబడుల సంగతి ఏంటని ఆయన ప్రశ్నించారు.కాలం కలిసి రాక నాలుగేళ్లుగా రైతులు నష్టాలను చవిచూసి అల్లాడిపోయారన్నారు.ఈ యేడాది సకాలంలో వర్షాలు కురిసి పత్తి పంట చేతికొచ్చిన సమయానికి పాలకులు ముఖం చాటేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు.అదేవిధంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా పాలకులు సీసీఐ ద్వారా పత్తిని కొనుగోలు చేసి రెండు తెలుగు రాష్ట్రాల రైతాంగాన్ని ఆదుకోవాలని, పరిస్థితి ఇలాగే కొనసాగితే సిపిఐ ఆధ్వర్యంలో రైతుల పక్షాన ఉద్యమాన్ని తీవ్రతరం చేసేందుకు వెనుకాడేది లేదన్నారు.

# పేదలకు ఆసరాగా "అమ్మ చేయూత ట్రస్ట్"

## నిత్యావసరాల పంపిణీ చేసిన ప్రభుత్వ వైద్యశాల వైద్యులు అప్పికట్ల ప్రవీణ్



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** పేద వర్గాలకు ఆర్థిక భరోసా కల్పించేలా నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న "అమ్మ చేయూత చారిటబుల్ " ట్రస్ట్ సంస్థ సేవలు ప్రశంసనీయమని ఏరియా వైద్యశాల ఎముకలు, కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ అప్పికట్ల ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద మహిళలకు నిత్యవసరసరుకులు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వడ్డవల్లి ఆంజనేయ స్వామి గుడి దగ్గరలోని పేద మహిళలకి నిత్యవసరాలను అందించారు. పట్టణానికి చెందిన గంటా శివశంకర్,అపర్ణ ల కుమార్తె గంటా నాగ రోహిణి పుష్పాలంకరణ వేడుక సందర్భంగా వారు పేదలకు ఈ చేయూత కార్యక్రమానికి సహకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ అప్పికట్ల మాట్లాడుతూ అమ్మ చేయూత చారిటబుల్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఇప్పటికే ఎన్నో సేవా కార్యక్రమాల ద్వారా పేద ప్రజలకు అండగా ఉన్నారన్నారు. యువత ప్రతి ఒక్కరు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. అనంతరం సంస్థ సభ్యులు డాక్టర్ అప్పిగట్ల ప్రవీణ్ కుమార్ ను శాలువా, మెమెంటోతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు కుమ్మరి దస్తగిరి, సభ్యులు చింకా అంకమ్మరావు, సిద్దెల కోటేశ్వరావు, పిక్కిలి శివ, పి.రత్తయ్య, బైలడుగుల కృష్ణరాజు,చావల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నవరాత్రి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలోని ఎన్జీవో కాలనీ మరియు బరంపేటలలో శుక్రవారం రాత్రి నవరాత్రుల వేడుకలు ఘనంగా జరిగాయి.సందర్భంగా జరిగిన వేడుకలకు ఎమ్మెల్యే దంపతులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు సతీమణి సుధారాజేశ్వరి హాజరయ్యారు. ప్రత్యేక అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ అమ్మవారి కరుణతో ఈ ఏడాది పుష్కలంగా వర్షాలు కురిసి పంటలు పండుతున్నాయన్నారు. అదే విధంగా వ్యాపారులు, ఉద్యోగులు సుఖ సంతోషాలతో తమ వృత్తులు కొనసాగిస్తున్నారన్నారని చెప్పారు. దేవీ శరన్నవరాత్రులను వైభవంగా నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. తొలుత ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు దంపతులకు కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికి సన్మానం చేసి తీర్థ ప్రసాదాన్ని అందజేశారు.

# మహా లడ్డూను కైవసం చేసుకున్న హరి



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** పట్టణంలోని మల్లమ్మ సెంటర్లో వెంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి మహాలడ్డును మిరియాల హరి ఒక లక్ష ఇరవై తొమ్మిది వేల నూట పదహారు రూపాయలకు వేలం పాటలో దక్కించు కున్నారు. దసరా పండుగ రోజున ఉదయం 9 గంటలకు మేళ తాళాలతో అంగరంగ వైభవంగా వారి స్వగృహానికి అందజేస్థామని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి కమిటీ సభ్యులు తెలిపారు.

# 14న ఉచిత వినికిడి పరికరాల కోసం దరఖాస్తులు స్వీకరణ

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట పాత గవర్నమెంట్ హాస్పిటల్ నందు ఈ నెల 14న జిల్లా సత్వర చికిత్స కేంద్రం నందు నేషనల్ ప్రోగ్రాం ఫర్ ప్రెవేన్షన్ అండ్ కంట్రోల్ అఫ్ డెఫ్నెస్ కార్యక్రమం లో భాగంగా ఉచిత వినికిడి పరీక్షలు మరియు పరికరాల కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా వైద్యా మరియు ఆరోగ్య శాఖధికారి డాక్టర్ బి.రవి తెలిపాయరు. వినికిడి లోపం ఉన్నవారు ఆధార్ జిరాక్స్, 2 పాసుపోర్టు ఫొటోస్, రేషన్ కార్డు జిరాక్సు మరియు సదరం సర్టిఫికెట్ తీసుకోని పాత గవర్నమెంట్ హాస్పిటల్ కు రావలిసిందిగా తెలిపారు.

# ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ అశోక్ కుమార్ చింతలపూడి..



**పిడుగురాళ్ళ, మేజర్ న్యూస్:** గురజాల నియోజకవర్గ ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన పల్నాడు హాస్పిటల్స్ అధినేత డా" అశోక్ కుమార్ తెలిపారు. డా"అశోక్ మాట్లాడుతూ దుష్టశక్తుల మీద దైవ శక్తి సాధించి మంచి, దుష్టశక్తుల యందు దైవ శక్తి సాధించినదే విజయానికి ప్రతీకగా జరుపుకునే పండుగ దసరా పండుగ అని నియోజకవర్గంలోని అన్ని వర్గాలకు చెందిన ప్రజలు అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో రైతులు ,ప్రజలు అందరూ ఆ దుర్గాదేవిని ప్రార్థిస్తు విద్యార్థులు అందరూ బాగా చదువుకొని ఉన్నత స్థాయికి రావాలని కోరుకుంతూ ఈ దసరా పండుగనూ అందరూ అత్యంత భక్తి శ్రద్ధలతో, ఆనందంగా కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని మనసారా కోరుతూ గురజాల నియోజకవర్గ ప్రజానీకానికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## చిట్టిబాబు ఆధ్వర్యంలో పసుమర్రులో అంతర్జాతీయ బాలికల దినోత్సవం



**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** చిలకలూరిపేట మండలం పసుమర్రులో శుక్రవారం స్థానిక జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డవలప్మెంట్ సొసైటీ (,,గర్డ్స్) ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవ కార్యక్రమం జరిగింది. మాజీ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ దాసరి చిట్టిబాబు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి జనవిజ్ఞాన వేదిక సమత విభాగం పల్నాడు జిల్లా అధ్యక్షురాలు టి.కుమారి హాజరై మాట్లాడారు.. ఈ సందర్భంగా కుమారి మాట్లాడుతూ జాతికి గౌరవ తెచ్చేది బాలికే అన్నారు. ప్రస్తుత పరిస్తుల్లో బాలికలు చాలా అప్రమత్తంగా ఉండాలన్నారు. గుడ్ టచ్, బాడ్ టచ్ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. పెద్దలు, గురువులు పెద్దలు చెప్పేవి విని గౌరవించాలన్నారు. వారి మాటలు వినకపోతే తరువాత చాలా ఇబ్బందులు పడ తారన్నారు. . మానవ జాతిని ఉత్పత్తి చేసి, వారిని ఉత్తమలుగా తయారు చేసే అవకాసం నేటి బాలికలైన రేపటి మహిళలకు మాత్రమే ఉందన్నారు. ఆడపిల్లలు గా పుట్టడం మన అదృష్టం న్నారు. . ఇందులో భాగంగా విద్యార్ధునులకు ఎదిగే ఆడపిల్ల ఏమి తెలుసుకోవాలి అనే పుస్తకాన్ని బహుమతులుగా అందజేశారు.. ఈ కార్యక్రమంలో , జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి దార్ల బుజ్జిబాబు, , జ్ఞానేశ్వరి అర్బన్ రూరల్ డవలప్మెంట్ సొసైటీ ఉపాధ్యక్షులు గేరా యాకోబు, కార్యదర్శి పోనుగుబాటి బుల్లిబాబు నలమాల దానయ్య, జెర్రిపోతుల బుల్లిబాబు,,తుర్లపాడు మాజీ సర్పంచ్ వడ్లన చంద్రం, ఉన్నవ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే అరవింద బాబు



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ను శు క్రవారం సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలలో చేపట్టవలసిన అభివృద్ధి పనులను మంత్రికి అయన వివరించారు. కేర్ యూనిట్ లెవెల్ వన్ శంకుస్థాపనకి రావాలని మంత్రిని ఎమ్మెల్యే ఆహ్వానించారు. నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని మంత్రిని కోరారు. ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధికి సహకారం అందిస్తానని మంత్రి సత్య కుమార్ యాదవ్ ఎమ్మెల్యే అరవిందాబాబుకి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కపిలవాయి విజయకుమార్, లక్కీరెడ్డి వెంకటేశ్వరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** పెదకూరపాడు నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ దంపతులు విజయదశమి శు భాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాశక్తి ప్రతిరూపమైన దుర్గాదేవిని పూజించి ఆరాధించే విజయదశమి పండుగను ప్రజలందరూ సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి, దుష్ట శక్తులపై దైవ శక్తుల విజయానికి ప్రతీకగా జరుపుకునే పండుగ విజయదశమి అని ఆయన పేర్కొన్నారు. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణతో ఆ ఆదిపరాశక్తి మనకు సదా స్ఫూర్తినిస్తుందన్నారు. ఆ జగన్మాత చల్లని దీవెనలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని.. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ సంపూర్ణ ఆరోగ్యం, సుఖ శాంతులు, సిరి సంపదలు చేకూరాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

# జగన్ అయిదేళ్ల పాలనలో, అభివృద్ధికి రోడ్లే సాక్ష్యం : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

### రహదారి నిర్మాణానికి ప్రత్తిపాటి శంకుస్థాపన



**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం నాలుగు నెలల పాలనకు సంబంధించి మాజీ సీఎం జగన్ వ్యాఖ్యలకు గట్టి కౌంటర్ ఇచ్చిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు . కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు జగన్ను పాతాళానికి పడేసినా ఇంకా తానేదో చేశానంటున్న జగన్ ప్రగల్భాలకు వేల కోట్ల మేర గుంతలు పడిన, ధ్వంసమైన రోడ్లే సాక్ష్యమని చురకలు వేశారాయన. ఇదేనా ప్రజలకు జగన్ చేసి న మేలు అని ఎద్దేవా చేశారు. నాదెండ్ల మండలం కనపర్రు నుంచి ఇర్లపాడులోని కేంద్రీయ విద్యాలయం వరకు రహదారి నిర్మాణానికి శుక్రవారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శంకుస్థాపన చేశారు. కనపర్రు నుంచి కేంద్రీయ విద్యాలయం వరకు రహదారి నిర్మాణానికి గాను రూ. 40లక్షలు నిధులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన త్వరితగతిన పనులు చేపట్టి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. గతంలో ఏ ప్రభుత్వం ఉన్నా రోడ్ల నిర్వహణ, నిర్మాణం, విస్తరణకు కనీస నిధులు కేటాయించేవారని, వాటికి కూడా మంగళం పాడిన ఘనుడు జగన్ రెడ్డని అన్నారు. ఈ కారణంగా రాష్ట్రవ్యాప్తంగా వేలాది కిలోమీటర్ల రోడ్లు ఇప్పుడు కనీసం గుంతలు పూడ్చే కార్యక్రమం కోసం ఎదురు చూస్తున్నాయన్నారు. పెద్దఎత్తున కొత్త రోడ్లనిర్మాణం కోసం ఎదురు చూస్తున్నాయని, ఉపాధి హామీ, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో త్వరలోనే వాటన్నింటికో పరిష్కారం చూపించాల్సి ఉందన్నారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న పల్లె పండుగ కార్యక్రమంలో ఇదేతరహా లోని గ్రామీణ సమస్యలు ఎన్నింటినో తీర్చేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందన్నారు.

## మద్యం దుకాణాలకు చివరి రోజు దరఖాస్తుల వెల్లువ



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** చివరి రోజు మద్యం దుకాణాలకు ఊహించని స్థాయిలో పోటీ పెరిగింది. దరఖాస్తులు వెలువలా వచ్చాయి. సత్తెనపల్లి నియోజకవర్గంలో 15 ప్రైవేటు మద్యం దుకాణాలకు 249 దరఖాస్తులు రాగా, ఒక్క దుకాణానికి నాన్ రిఫండబుల్ రుసుము కింద రెండు లక్షల చొప్పున ప్రభుత్వానికి రూ. 5.78 కోట్ల ఆదాయం వచ్చింది. వీటిలో పట్టణంలో 6 దుకాణాలకు గాను అత్యధికంగా ఒక దుకాణానికి 20 దరఖాస్తులు, రూరల్ మండలంలో 5 దుకాణాలకు గాను అత్యధికంగా 20 , అత్యల్పంగా 16, రాజుపాలెం మండలంలో రెండు దుకాణాలు ఉండగా తీవ్రమైన పోటీ ఇక్కడ నెలకొంది. ఒక దుకాణానికి 37 మరో దుకాణానికి 32 దరఖాస్తులు వచ్చాయి. ముప్పాళ్ళ మండలంలో రెండు దుకాణాలు ఉండగా ఒకదానికి 26 మరొక దుకాణానికి 24 దరఖాస్తులు ఆన్లైన్ లో వేయటం జరిగింది. నియోజకవర్గ వ్యాప్తంగా రాజుపాలెం మండలం ఒక దుకాణానికి 37 దరఖాస్తులు అత్యధికంగా నమోదయ్యాయని ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సిఐ విజయ్ కుమార్ తెలిపారు. దరఖాస్తులను ఆన్లైన్లో ఆఫ్లైన్లోనూ స్వీకరించగా ఈనెల 14వ తేదీన పల్నాడు కలెక్టరేట్లో లాటరీ ద్వారా దుకాణ యజమానుదారులను ఎంపిక చేయనున్నారు.

## శివాలయంలో శరన్నవరాత్రుల్లో పాల్గొనవలసిందిగా అర్చకులు కమిటీ సభ్యులు రాజశేఖర్‌కు ఆహ్వానం



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** చిలకలూరిపేటపట్టణంలోని చౌత్రా సెంటర్ శివాలయంలో రంగ రంగ వైభవంగా జరుగుతున్న అమ్మవారి దసరా శరన్నవరాత్రులు కార్యక్రమంలో కూడా తప్పక పాల్గొనవలెనని శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్‌ని శుక్రవారం ప్రధానఅర్చకులు శరత్ మరియు కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజశేఖర్‌ను అమ్మవారి వస్త్రం, అక్షింతలతో ఆశీర్వదించారు.

## అమ్మ వారికి మహిషాసుర మర్దిని అలంకరణ



**ఈపూరు మేజర్ న్యూస్ :** దసరా శరన్నవరాత్రులలో భాగంగా శుక్రవారం మండలంలోని భక్తులు అమ్మవారిని మహిషాసుర మర్దిని వేషధారణలో పూజలు నిర్వహించారు.దసరా శరన్నవరాత్రుల్లో ఎనిమిదో రోజు అమ్మవారు మహిషాసుర మర్దినిగా దర్శనం ఇచ్చారు.ఈ సందర్భంగా మండలంలోని కొచ్చర్ల,ఈపూరు,ముప్పాళ్ళ తదితర గ్రామాల్లో అమ్మవారికి భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.కొచ్చర్ల శివాలయంలోని పార్వతీదేవి అమ్మవారిని భక్తులు మహిషాసుర మర్దిని వేషధారణలో అలంకరించి ఘనంగా పూజలు నిర్వహించారు. అలాగే కొచ్చెర్ల అంకాల పరమేశ్వరి అమ్మవారికి పూలతో అలంకరించి పూజలు చేశారు.

# పిడుగురాళ్లలో ప్రభుత్వ ఖాజీ కార్యాలయం ప్రారంభం



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పిడుగురాళ్లలో ప్రభుత్వ ఖాజీ కార్యాలయం ను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ బాబావలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా షేక్ బాబావలి మాట్లాడుతూ, పిడుగురాళ్ల పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించి ముస్లిం మైనార్టీ వర్గాలకు చెందిన వివాహ సంబంధమైన సర్టిఫికెట్లను జారీ చేయడానికి ఇకనుండి పిడుగురాళ్లలో ని కార్యాలయం నందు వీలవుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా విడాకులకు సంబంధించిన విషయాల గురించి ప్రభుత్వ ఖాజీగా నియమించబడినటువంటి షేక్ మౌలానా అబ్దుల్ కరీంను ఈ కార్యాలయం నందు సంప్రదించ వచ్చునని బాబావలి తెలిపారు. గతంలో వివాహ మంజూరు పత్రాలను తీసుకునేందుకు నరసరావుపేట, గుంటూరు, విజయవాడ వంటి ప్రాంతాలకు వెళ్లిఅక్కడ ఉన్నటువంటి ప్రభుత్వ ఖాజీల ద్వారా ఆ పత్రాలను స్వీకరించడం జరుగుతుందని, ఇప్పుడు అటువంటి వ్యయ ప్రయాసపడే అవసరం లేదని ఆయన తెలిపారు. వివాహ సర్టిఫికెట్లు, అదేవిధంగా విడాకులకు సంబంధించిన సర్టిఫికెట్లను తీసుకునేందుకు ఇప్పటివరకు మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా, పిడుగురాళ్ల మండలానికి సంబంధించిన ముస్లిం మైనార్టీ వర్గాలకు సంబంధించిన సర్టిఫికెట్ల విషయంలో నేరుగా పిడుగురాళ్ల పట్టణంలోని ప్రభుత్వం నియమించిన ఖాజీ షేక్ మౌలానా అబ్దుల్ కరీం వద్ద తీసుకునే విధంగా సహకరించిన గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు కు బాబావలి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కార్యాలయం నందు ప్రత్యేక దువా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాబావలి తో పాటు మైనార్టీ నాయకులు మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు షేక్ బాషా, షేక్ వాచర్ బుడే, షేక్ ఫరీద్ మేస్త్రి, డాక్టర్ షేక్ సర్దార్, షేక్ సైదా, హాఫీజ్ తాజుద్దీన్, పిడుగురాళ్ల పట్టణ మసీదులలోని ఇమాములు మరియు మండలంలోని ఇమాములు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల నెరవేరుస్తాం..మంత్రి పార్థసారథి



- ఇళ్లు లేని పేదలకు శాశ్వత గృహాలు
- వైసీపీ పాలనలో అన్నీ అవకతవకలే
- రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారు
- ఇప్పుడిప్పుడే ఆర్థిక వ్యవస్థ గాడిలో పడుతోంది
- జర్నలిస్టులందరికీ మేలు చేస్తాం
- స్పష్టం చేసిన మంత్రి కొలుసు పార్థసారథి

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో :** రాష్ట్రంలో ఏ పేదవాడు కూడా నాకు ఇల్లు లేదు అనే మాట అనకుండా వచ్చే అయిదేళ్లలో నిరుపేదలు అందరికీ శాశ్వత గృహ వసతి కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దిశా నిర్దేశం చేశారని, ఆ లక్ష్య సాధన దిశగా గృహనిర్మాణ శాఖ ముందుకు అడుగులు వేస్తున్నదని గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. రాష్ట్ర సచివాలయం నాలుగో బ్లాక్ మొదటి అంతస్తులో ఆధునీకరించిన తన చాంబర్‌లో శాస్త్రోక్తంగా శుక్రవారం ఆయన ప్రవేశించారు.

**గత పాలనలో అన్నీ అవకతవకలే..!**

ఎస్సీలకు, బీసీలకు మేమే చాంఫియన్లు అని చెప్పుకునే గత పాలకుల హయాంలో గృహ నిర్మాణ శాఖలో ఎన్నో అవకతవకలు జరిగాయని, నిరుపేదల గృహ నిర్మాణాలకై కేంద్రం ఇచ్చిన దాదాపు రూ.4,500 కోట్ల నిధులను పక్కదోవ పట్టించి నిరుపేదలకు అన్యాయం జరిగిందన్నారు. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక్కొక్క యూనిట్ కు రూ.2.50 లక్షల రుణ సహాయాన్ని అందజేస్తే, దాన్ని రూ.1.80 లక్షలకు తగ్గించడమే కాకుండా ఎస్సీ, ఎస్టీల గృహ నిర్మాణానికై రూ.50 వేల నుంచి లక్ష రూపాయల వరకు అదనంగా అందజేసే ఆర్థిక సహాయాన్ని కూడా పూర్తిగా రద్దు చేసిన ఘనత గత ప్రభుత్వానిదే అన్నారు.

**రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారు..**

గత ప్రభుత్వ హయాంలో ఎన్నో తప్పిదాలు జరిగాయని, రాష్ట్రాన్ని రూ.10.50 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి దింపడమే కాకుండా, ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితికి రాష్ట్రాన్ని తీసుకు వచ్చారన్నారు. రాష్ట్రంలో ఎటు వంటి ఆదాయ వనరులు, అభివృద్ధి లేకుండా చేశారని, గతంలో జరిగిన ఇటువంటి తప్పిదాలు అన్నింటినీ చక్కదిద్ది రాష్ట్రాన్ని ఒక గాడిలో పెట్టేందుకు తమ ప్రభుత్వం వంద రోజుల పాలనలో ముఖ్యమంత్రి ఎంతగానో కృషిచేశారని మంత్రి తెలిపారు. యువతీ యువకు లకు ఉపాధి అవకాశాలు లేకుండా చేశారని, అభివృద్ధిని అందిపుచ్చుకు నేలా యువతీ యువకులను సిద్ధం చేయాలనే లక్ష్యంతో రాష్ట్రంలో స్కిల్ సెన్సెస్ ద్వారా ఉపాధి అవకాశాలు పెంచేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. ప్రజలు కేవలం సంక్షేమ పథకాలపైనే ఆధారపడకుండా వారికి బంగారు భవిష్యత్తును ఏర్పాటుచేసే దిశగా కృషి జరుగుతోందని, 2029 నాటికి రాష్ట్ర జీడీపీ, ప్రతి పౌరుడి తలసరి ఆదాయం పెంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

**జర్నలిస్టులకు మేలు చేస్తాం..**

రాష్ట్రాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే విషయంలోనే కాకుండా, ఇంకా వారికి ఏ విధంగా మేలు చేకూర్చ గలమో అనే కోణంలో ఆలోచించి ప్రతిపాదనలు రూపొందించాలని ఈ మధ్య జరిగిన సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించినట్లుగా తగు చర్యలు చేపట్టడం జరిగిందని మంత్రి తెలిపారు. పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం చెపుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రకటనలు జారీలో ఇష్టాను సారంగా ప్రవర్తించడమే కాకుండా తమకు నచ్చిన పేపర్లకు పెద్ద ఎత్తున జారీచేస్తూ, నచ్చని పేపర్లు వాటంతట అవే విత్ డ్రా అయ్యే పరిస్థితులు కల్పించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో రూ.200 -లు పత్రిక కొనుగోలుకు ఇస్తూ అనధికారికంగా పలానా పత్రికనే కొనుగోలు చేయాలని నిర్దేశించినట్లు సమాచారం ఉందని, దానిపై విచారణ జరుగుతోందన్నారు. సంబంధిత జీవోను కూడా రద్దు చేశామన్నారు. రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఎం.డి. కె.రాజబాబు, సమాచార శాఖ అదనపు సంచాల కులు ఎల్.స్వర్ణలత, సంయుక్త సంచాలకులు పి.కిరణ్ కుమార్ మంత్రికి పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు.

## పల్నాడు జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** చెడుపై మంచి మరియు దుష్ట శక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమని జిల్లా కలెక్టర్ పి. అరుణబాబు అన్నారు. దసరా పండుగ జిల్లా ప్రజలందరికీ మేలు చేయాలని అలాగే జిల్లా సమగ్ర అభివృద్ధి సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు విజయ దశమి శుభాకంక్షలు తెలియజేశారు.

## ఆర్ అండ్ బి శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే అరవిందబాబు



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డిని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు శుక్రవారం సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లాతో పాటు డివిజన్ కేంద్రమైన నరసరావుపేట నియోజకవర్గానికి సంబం ధించి అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. నరసరావుపేట నియోజకవర్గంలోని పలు గ్రామాలకు వెళ్ళే మార్గాలలో చప్టాలు ఉన్నాయని భారీ వర్షాలకు వాగులు పొంగే సమయాలలో చప్టాలు ప్రమాదకరంగా మారాయని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. చప్టాలుగా ఉన్న వాటిని హైలెవల్ బ్రిడ్జిలుగా మార్చేందుకు నిధులు కేటాయించాలని కోరారు. గత వైసీపీ పాలనలో రోడ్లను ఏ మాత్రం పట్టించుకోలేదని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. చప్టాలు ప్రమాదకరంగా ఉన్నా వాటిని బ్రిడ్జిలుగా మార్చే పనులు చేపట్టలేదన్నారు. అదే విధంగా నరసరావుపేట పురపాలక సంఘ పరిధిలోనూ పలు వార్డులు, ప్రధాన రహదారులలో సైతం బ్రిడ్జిల అవసరం ఎంతో ఉందన్నారు. జిల్లా కేంద్రం కావడంతో రాష్ట్ర స్థాయి అధికారులు, మంత్రులు వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రాకపోకలు సాగిస్తుండటంతో రోడ్ల విస్తరణ అవసరమైం దన్నారు. మల్లమ్మసెంటర్ వంటి ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు ప్లై ఓవర్ ఏర్పాటు అత్యవసరం చెప్పారు. రోడ్ల అభివృద్ధికి నిధులు కేటాయించాలని తమ ప్రతిపాదనలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మంత్రి బిసి జనార్దన్ రెడ్డిని కోరారు .ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ నేతలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య శాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఏర్పాటు - చైర్మన్ కె.జె మోహనరెడ్డి



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపే టలోని లింగంగుంట్ల లోగల నూతన ప్రభుత్వ వైద్యశాల నందు రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ ను నరసరావుపేట శాసనసభ సభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు శుక్రవారం సందర్శించారని జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ కంజుల జగన్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ కంజుల. జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర రెడ్ క్రాస్ శాఖ వారి సహకారంతో రెడ్ క్రాస్ నేషనల్ హెడ్ కోటర్ ఢిల్లీ వారి చేత జిల్లాకు బ్లడ్ సెంటర్ మంజూరైంద న్నారు. దానికి కావలసిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ నూతన ప్రభుత్వ వైద్యశాల నందు ఏర్పాటు చేశారన్నారు. సంవత్సరకాలంలో బ్లడ్ సెంటర్ యొక్క నిర్మాణాన్ని పూర్తి చేసామనన్నారు. అలాగే బ్లడ్ సెంటర్కు సంబంధించి లైసెన్స్ ను కూడా డ్రగ్స్ అండ్ కాస్మోటిక్స్,మరియు డ్రగ్స్ కంట్రోలర్ అడ్మినిస్ట్రేషన్ ఢిల్లీ వారి చేత మంజూరైందని తెలిపారు. త్వరలోనే రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్సెంటర్ ను ప్రారంభించడం కొరకు మన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు కోరగా బ్లడ్ సెంటర్ ను సందర్శించారని తెలియజేశారు. ఈ బ్లడ్ సెంటర్ ను ప్రారంభించడం వలన జిల్లాలో ఉన్న అన్ని నియోజకవర్గాలతో పాటు మండలాల ప్రజలకు రక్తం మరియు కాంపోనెంట్స్ ను సరఫరా చేయడానికి సిద్ధంగా ఉంటుందా న్నారు. అదేవిధంగా ఈ బ్లడ్ బ్యాంక్ కు అన్ని విధాల సహాయ సహకారాలను అందించవలసిందిగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందాబాబుని కోరామన్నారు. అనంతరం శాసనసభ సభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ పల్నాడు జిల్లా ముఖ్యద్వారం నరసరావుపేటలోని జిల్లా వైద్యశాల దాదాపు 200 పడకల సామర్థ్యం కలిగి ఉండన్నారు. పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తుదన్నారు. ఇదే వైద్యశాల నందు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పల్నాడు జిల్లా శాఖ వారిచేత ముఖ్యంగా చైర్మన్ డాక్టర్ కంజుల జగన్ మోహన్ రెడ్డి చొరవతో బ్లడ్ సెంటర్ ను చాలా అద్భుతంగా ఏర్పాటు చేశారని కొనియాడారు. ఈ బ్లడ్ సెంటర్ ను ఏర్పాటు చేయడం ద్వారా జిల్లాలో ఎంతోమందికి మేలు జరిగే అవకాశం ఉందని చెప్పారు. దాదాపు 1000 ప్యాకెట్ల బ్లడ్ మరియు బ్లడ్ కాంపోనెంట్స్ తో నిల్వ సామర్థ్యం ఉన్నదన్నారు. ఈ సెంటర్ ద్వారా జిల్లాలో ఉన్న తల సేమియా, హిమోఫిలియా, డెంగ్యూ ఇటువంటి వ్యాధులు ప్రబలినప్పుడు అదేవిధంగా రహదారి ప్రమాదాలు జరిగిన వారికి రక్తాన్ని అందిచటం జరుగుతుందని చెప్పారు. ఈ బ్లడ్ సెంటర్ ను నవంబర్ 10న ఆంధ్ర రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ చేత ప్రారంభించబోతున్నామని తెలియజేశారు. బ్లడ్ సెంటర్ కు ఐసిఐసిఐ ఫౌండేషన్ ద్వారా డొనేషన్ గా అందజేసిన బ్లడ్ కలెక్షన్ వ్యాన్ ను ఎమ్మెల్యే అరవిందబాబు స్వయంగా నడిపి ప్రారంభించారు. రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ యొక్క సేవలను వినియోగించుకోవాలని ఆయన తెలియజేశారు. తధానతారం తెలుగుదేశం పార్టీ నాయకులు కపిలవాయి విజయ్ కుమార్ మాట్లాడుతూ బ్లడ్ బ్యాంక్ అవసరమైన సహాయ సహకారాలను అందిస్తామని తెలియజేశారు. పట్టణ ప్రజలు కూడా బ్లడ్ బ్యాంకు కు తమ వంతుగా విరాళాలను అందించవచ్చని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ పి.వి. యం శరత్ బాబు, కోశాధికారి గంగ్రకోట మురళీకృష్ణ, మేనేజింగ్ కమిటీ సభ్యులు కె.ఎం. ఎన్ .వి .శ్రీనివాస గుప్తా, బత్తుల మురళి, డాక్టర్ రెహమతుల్లా, డాక్టర్ సృజనా, బ్లడ్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ మురళిధర్, ప్రభుత్వ వైద్యశాల డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ డాక్టర్ లక్కిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ మంత్రు నాయక్, ఆర్ ఎం ఓ డాక్టర్ ఏడుకొండలు , మాజీ కౌన్సిలర్ మస్తాన్ వలి , రెడ్ క్రాస్ సిబ్బంది, రెడ్ క్రాస్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## వంట నూనెల ప్రత్యేక కౌంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే చదలవాడ



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు నరసరావుపేట పట్టణంలోని మల్లమ్మ సెంటర్లో విజయ గణపతి ఆయిల్ మర్చంట్స్ నందు మరియు శివుని బొమ్మ సెంటర్ వద్ద గల మహాలక్ష్మి రోటరీ ఆయిల్స్ నందు వంట నూనెల ప్రత్యేక కౌంటర్ ను శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈకౌంటర్ నందు పాకెట్ పామాయిల్ ధర 110 అలాగే సన్ ఫ్లవర్ ఆయిల్ పాకెట్ ధర 124 లకు విక్రయించడం జరుగుతుందన్నారు. కావున ఈ ప్రత్యేక కౌంటర్ నందు తెల్ల రేషన్ కార్డు వున్నవారికి 3 పాకెట్లు పామాయిల్ మరియు 1 పాకెట్ సన్ ఫ్లవర్ ఆయిల్ ఇస్తారని చెప్పారు. తెల్ల రేషన్ కార్డు దారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్ఛార్జి డి ఎస్ ఓ నారదమని, సీ ఎస్ డి టీ కొండారెడ్డి మరియు ఆయిల్ మిల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రామలింగయ్య, దుల్లిపాళ్ల వెంకట సేదపాచలం (పంతులుగారు). ఎ టీ సీ కాకుమాను శ్రీనివాసరావు, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

**SBI భారతీయ స్టేట్ బ్యాంక్**
నల్లపాడు బ్రాంచి (16230), 2-09, మెయిన్ రోడ్, నల్లపాడు, గుంటూరు. ఫోన్ : 9866916979

**బంగారు నగల వేలము ప్రకటన**

ఈ దిగువ పేర్కొనబడిన వ్యక్తులు మా బ్యాంకు శాఖ నందు బంగారు నగలు తాకట్టు పెట్టి ఋణములు తీసుకొని ఉన్నారు. ఎన్ని నోటీసులు పంపినసూ ఋణం చెల్లించని కారణమున, ఈ ప్రకటన ఆఖరు ప్రకటనగా భావించి **ది.13-10-2024** తేదీ లోపు చెల్లించి తమ ఆభరణములను విడిపించుకోగలరు. లేని యెడల **ది.15-10-2024 మంగళవారం సాయంత్రం 4.00 గం॥లకు** మా బ్రాంచి ఆఫీసు ఆవరణయందు బహిరంగ వేలం వేసి వారి పేరున ఉన్న బకాయిలకు జమకట్టుకొనబడును. షరతులు : **1)** వేలంలో పాల్గొనదలచినవారు తమ గుర్తింపుకార్డును చూపి **రూ.11,300/-** ధరావత్తు చెల్లించి **ది.15-10-2024 సాయంత్రం 3 గం॥లోపు** పేరు నమోదు చేయించుకోవలెను. **2)** ఎట్టి కారణము చూపకనే వేలం ఆఫర్ తిరస్కరించుటకు గాని, వేలం ఆపివేయుటకుగాని, వాయిదా వేయుటకుగాని బ్యాంకు వారికి పూర్తి అధికారములు కలవు. **3)** వేలం వేసినా బకాయిలు రద్దుకాని యెడల వారిపై చట్టరీత్యా తగుచర్యలు తీసుకొని మిగిలిన బకాయిలను వసూలు చేయబడును. **4)** ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారుల్లో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలం నోటీసు వర్తించును. ఈ వేలం ప్రకటన తదితర ఖర్చులు ఈ క్రింది ఖాతాదారులే భరించవలెను. ఆక్షన్ అమౌంట్ రూ. 1,21,824

| క్రమ సంఖ్య | ఖాతా నెంబరు | ఖాతాదారుని పేరు మరియు చిరునామా | మొత్తం తూకం గ్రాముల్లో | నికర తూకం గ్రాముల్లో |
|---|---|---|---|---|
| 1 | 40837036426 | మన్నీడి సుమంత్, నల్లపాడు, గుంటూరు-522005 | 23.23 | 18.180 |

తేది : 11-10-2024, ప్రదేశం : నల్లపాడు    సం/- బ్రాంచి మేనేజర్, భారతీయ స్టేట్ బ్యాంక్, నల్లపాడు బ్రాంచి(16230), గుంటూరు.







# భక్తిశ్రద్ధలతో చండీ హెూమం



**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ :** స్థానిక సంపత్ నగర్ శ్రీ శారదా పరమేశ్వరి ఆలయంలో దసరా మహెూత్సవాల సందర్భంగా శుక్రవారం చండీ హెూమం నిర్వహించారు పోలిశెట్టి శ్యాంసుందర్ చే 13 మంది వేద పండితుల ఆధ్వర్యంలో గణపతి,రుద్ర, చండీ హెూమలు జరిగాయి. పలు రకాల హెూమ ద్రవ్యాలతో హెూమ పూర్ణాహుతి జరిగింది. స్థానిక మారుతీ నగర్ శ్రీ మారుతి దేవాలయంలో తంగిరాల శ్రీనివాస్ చే 9 మంది వేద పండితుల ఆధ్వర్యంలో గణపతి,చండీ హెూమాలు నిర్వహించి హెూమ ద్రవ్యాలతో పూర్ణాహుతి చేశారు. స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ధార్మిక ప్రాంగణంలో భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ బొల్లేపల్లి సత్యనారాయణ లలితాంబ దంపతులచే 9 మంది వేద పండితుల ఆధ్వర్యంలో గణపతి రుద్ర చండీ హెూమాలు నిర్వహించి, పలు రకాల హెూమ ద్రవ్యాలతో పూర్ణాహుతి నిర్వహించారు.













